నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
సోమవారం
16,జూన్,2025

# మినీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు

**అద్దంకి-నవభూమి :** అద్దంకి పట్టణంలో మినీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ఊపందుకున్నాయి. కాలువ కట్ట పై తాత్కాలిక నివాసాలు ఉన్న కుటుంబాలకు అద్దంకి కొండ వద్ద శింగరకొండపాలెం సమీ పంలో స్థలాలు కేటాయిస్తున్నారు. ఈ నేప థ్యంలో ప్రతిపాదిత స్థలంలో పెద్ద గోతులు ఉండడంతో చదును చేసే పనులు ప్రారం భమయ్యాయి. విజయవాడ-బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేస్తున్న మెగా ఇంజ నీరింగ్ సంస్థ సహకారంతో అద్దంకికొండ వద్ద ఎక్స్‌కవేటర్, టిప్పర్లను ఉపయోగించి చదును చేస్తున్నారు. అనంతరం రోడ్లు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, నీటివసతి కల్పించి అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జూలై చివరి నాటికి కాలువ కట్టపై ఇళ్లు తొలగించే విధంగా పనులు వేగవంతం చేశారు. సుమారు 70 ఇళ్లు ఉన్నట్లు గుర్తించి ఖాళీ చేసి అద్దంకి కొండ వద్ద కేటాయించే స్థలానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఆయా కుటుంబాలకు అధికారులు సమాచారం ఇచ్చారు. రేణింగవరం నుంచి నామ్ రోడ్డు వరకు మధ్యలో కాలువ ఉంచి రెండు వైపులా సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీటి ప్రవాహానికి వీలుగా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి రూ.15 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయి.



త్వరలో టెండర్లు కూడా పిలిచేందుకు సిద్ధం చేస్తున్నారు. మినీ బైపాస్ నిర్మాణం పూర్తయితే నామ్ రోడ్డు లో కొంత మేర ట్రాఫిక్ తగ్గి రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని పలువురు అభి ప్రాయపడుతున్నారు.

## మనం ఎలా ఉన్నా మనల్ని బాగా చూసుకునేది మన తండ్రి మాత్రమే

### కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి



**దెందులూరు జూన్ 15 నవభూమి :**ప్రపంచమంతా నాకు వ్యతిరేకంగా ఉన్న నేను ఉన్నానులే తల్లి అని నాకు ధైర్యం చెప్పి నా వెంట నడిచి నేను మంచి చేస్తే పదిమందికి చెప్పి ఆనందపడేది మన తండ్రి అని ఇలాంటి మంచి ఏంతో గొప్ప తండ్రిని కలిగి ఉండడం జీవితంలో చాలా ఆనందం కలిగే విషయం అని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా తన తండ్రి మహారాజుకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. మన కష్టంలో మన బాధలో మన ఎదుగుదలలో తోడుండేది మన తండ్రి అని తండ్రి మాట విని పనిచేస్తే ఏ రంగంలోనైనా కచ్చితంగా విజయం సాధిస్తామని కొల్లేటి ఆడపడుచు కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి తెలిపారు.

## ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్రను కలిసిన పలువురు టిడిపి నాయకులు



**దెందులూరు జూన్ 15 నవభూమి :**ఏలూరు కలపర్రు టోల్ ప్లాజా రిలాక్స్ హోటల్ లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర కి మరియు డైరెక్టర్స్ కు స్వాగతం పలికిన పోలవరం నియోజకవర్గ యువ నాయకులు యల్లపు సురేష్. పలువురు టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ గవర సాధికార సమితి సోషల్ మీడియా కోఆర్డినేటర్ దెందులూరు మండల నాయకుడు కాళ్ళ హరిబాబు తదితరులు స్వాగతం పలికి బొకేనా అందజేశారు.

## జనసేన దెందులూరు నియోజకవర్గ నాయకులు పూజారి సీతారాం జన్మదిన వేడుకలు



**దెందులూరు జూన్ 15 నవభూమి** :దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకులు, గోపన్నపాలెంలో స్టార్ బిర్యాని హోటల్ అధినేత, గాలాయగూడెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కీలక నాయకుడు పూజారి సీతారాం జన్మదిన వేడుకలు దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. జనసేన నేత పూజారి సీతారాం జన్మదినం సందర్భంగా గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, జనసేన ముఖ్య నాయకులు గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, తెలుగు యువత నాయకుడు దోరేపల్లి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి రాజశేఖర్, పూజారి రామచంద్రరావు ఠాగూర్, పూజారి దుర్గారావు, పలువురు టిడిపి జనసేన నాయకులు ఆధ్వర్యంలో పూజారి సీతారాం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పూజారి సీతారాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూజారి సీతారాం జనసేన పార్టీ అభివృద్ధి సంక్షేమ తో పాటు గాలాయగూడెం గ్రామ సచివాలయానికి త్రాగునీటి వాటర్ ఫిల్టర్ ను శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయానికి వాటర్ ఫిల్టర్ ను బహుకరించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు ఈ సందర్భంగా పలువురు పుట్టినరోజు జరుపుకుంటున్న పూజారి సీతారాంకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు జన్మదిన వేడుకలు

**దెందులూరు జూన్ 15 నవభూమి :**ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు ఏలూరు జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చింతలపూడి నియోజకవర్గ టిడిపి నాయకులు కలరాయనగూడెం గ్రామానికి చెందిన నందిగాం బాబి (తిలక్) గన్ని వీరాంజనేయులు జన్మదినం సందర్భంగా బొకేను అందజేసి కేక్ కట్ చేసి గన్ని వీరాంజనేయులు జన్మదిన శుభాకాంక్షలు బాబి తెలిపారు. గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు, దెందులూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, చల్ల చింతలపూడి గ్రామం కొత్త కమ్మవారి గూడెం గ్రామానికి చెందిన సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పుసులూరి సత్యనారాయణ అలియాస్ బోస్ గన్ని వీరాంజనేయులు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి బోకే ను అందజేశారు.



### ఆక్రమణలు తొలగింపులో

# అధికారుల అలసత్వం ఎందుకు?

◆ దీక్షల టెంట్ తాడ్లను ముక్కలుగా కత్తిరించిన గుర్తు తెలియని దుండగులు





**చింతూరు నవభూమి :**రంపచోడవరం నియోజకవర్గం చింతూరు ఐ.టి.డి.ఏ ఎదుట గత 32రోజులు గా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగుతున్న తరుణం లో ఎవరో గుర్తు తెలియని దుండగులు ఈ వారం రోజుల్లోనే నాలుగు సార్లు టెంట్ తాడ్లను కత్తితో కోసివేయ్యడం జరిగిన విషయాన్ని గమనిస్తూనే ఉన్నాము దొరికితే ఎంతటివాళ్ళనైనా వొదిలిపెట్టబొమని ఆదివాసి జేఏసి రాష్ట్ర కార్యదర్శి కుంజా.అనిల్ హెచ్చరించారు.అనిల్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు జీవో నెంబర్ 3 కి బదులు ప్రత్యామ్నయ చట్టం తీసుకువస్తానని మాట ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఉద్యోగయామకచట్టం కావాలని 32 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేదని , ఇది ఇలా ఉండగా, మేము రిలే నిరాహార దీక్షకు వేసుకున్న టెంట్లను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసి తాడ్లను ముక్కలుగా కత్తిరించడం వెనుక ఎవరి ప్రమేయం ఉందొ అర్థం కావడం లేదని, ఎన్ని అవంతరాలు ఎదురైనా మా ఉద్యమం ఆపాభోమని అన్నారు.అధికారులు అక్రమ కట్టడాలు కూల్చడంలో వెసులుబాటు ఇవ్వడం వెనుక అస్సలు కారణాలు ప్రజలకు తెలపాలని, లేకుంటే త్వరలోనే మా ఆదివాసీ సంఘాలు తీసుకునే చర్యలకు భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.ఆక్రమణదారులారా మీకు నచ్చినట్లు ప్రభుత్వ భూములు, ఆదివాసుల భూములు, 1/70 చట్టానికి వ్యతిరేకంగా కబ్జా చేసి మీకు నచ్చినట్లు ఉంటాను అంటే చట్టలేమైనా మీ చుట్టాల అని గిరిజనేతర సమాజాన్ని ప్రశ్నించారు.అధికారులకు ఇదే మా హెచ్చరిక నోటీసులు ఇచ్చి అక్రమనలను రోడ్డుకి రెండు వైపులా 15 మీటర్లు తొలగించాల్సి ఉంటే ఒక రోజు 10 మీటర్లని మారో రోజు 8మీటర్లని తగ్గించుకుపోవడానికి గల కారణం ఏమిటీ? బేరాలు బాగానే కుదిరినాయా లేక గిరిజనేతర సమాజంపై ప్రేమ అన్న అనుమానాలు వస్తున్నాయి.నాలుగు మండలాల్లో వెంటనే తొలగింపు చర్యలు మొదలు పెట్టాలని అక్రమణదారులను ఏ ఒక్కరిని ఒదిలిపెట్టొదని అధికారులను డిమేండ్ చేసారు.

### జగన్ అంటే నమ్మకం

# చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ

◆ కూటమి ఏడాది పాలన వైఫల్యాలను ఎండగట్టిన అనంత వెంకటరామిరెడ్డి





**అనంతపురం, జూన్ 15 నవభూమి :**అనంతపురంలోని వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన 'జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.అనంత కామెంట్స్ :కూటమి ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు చేస్తున్న మోసాలు, అరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించాం.వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మేనిఫెస్టోను పక్కాగా అమలు చేశాం. మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా ఐదేళ్లలో ఏకంగా రూ.2.81 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చాం.చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో.. ఇప్పుడు కూడా మోసం చేస్తూనే ఉన్నారు. సమస్యలను ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఏడాదిగా ఇదే తీరు.గత ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. కేవలం సూపర్ సిక్స్ పథకాల కోసం ఏటా రూ.81 వేల కోట్లు వెచ్చించాలి. ఏడాదిగా ఒక్క సూపర్ సిక్స్ హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏడాదిలో రూ.81 వేల కోట్లు బాకీ పడింది.మేం అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగానే ఉంటాం.ఏడాదిగా ప్రజల పక్షాన నిలుస్తూ వచ్చాం. మా పోరాటం కారణంగానే ఏడాది తర్వాత తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారు. అది కూడా 67 లక్షల మందికి అని చెబుతున్నా వాస్తవానికి 37 లక్షల 70 వేల మందికే ఇచ్చారు.వైఎస్ జగన్ హయాంలో అమ్మ ఒడి నిధుల నుంచి రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధి కోసం ఇస్తే జే ట్యాక్స్ అంటూ ప్రచారం చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం చేస్తోంది ఏంటి? రూ.13 వేలు మాత్రమే అందిస్తున్నారు. ఎన్నికల్లో రూ.15 వేలని చెప్పి ఇప్పుడు రూ.2 వేలు తగ్గించారు. ఇదంతా ఎవరిని మోసం చేయడానికి? అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం అందించాలని డిమాండ్ చేస్తున్నాం.రైతులకు అన్నదాత సుఖీభవ ఇస్తామని ఇప్పటి వరకు అందించలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఊసే ఎత్తడం లేదు. ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం అని చెప్పినా రేపో, మాపో అంటూ కాలం వెళ్లదీస్తున్నారు.నమ్మకానికి ప్రతిరూపం వైఎస్ జగన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అయితే మోసానికి ప్రతిరూపం చంద్రబాబు, కూటమి పార్టీలులికూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడీ పాలన సాగిస్తున్నారు. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. అనంతపురం నుంచి 14 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి. అన్ని ప్రాంతాల్లోనూ మద్యం, ఇసుక, మట్టి దోపిడీ సాగుతోంది. అనంతపురం జిల్లా కేంద్రంలో అయితే ఏకంగా మద్యం షాపుల్లోకి, బార్లలోకి వెళ్లి దౌర్జన్యం చేస్తున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా మద్యాన్ని విక్రయిస్తున్నారు.అనంతపురం కార్పొరేషన్ పరిధిలో చిరువ్యాపారులు తోపుడుబండ్లు పెట్టుకుంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రూ.10 రుసుం వసూలు చేసే చోట ఇప్పుడు రూ.20 వసూలు చేస్తున్నారు. గతంలో రూ.20 రుసుం తీసుకునేచోట ఇప్పుడు రూ.40 వసూలు చేస్తూ పేదలను పిప్పిచేస్తున్నారు. మార్కెట్ యార్డులోనూ ఇదే పరిస్థితి. పోనీ మార్కెట్ యార్డుకు, మునిసిపల్ కార్పొరేషన్‌కు ఆదాయం వచ్చిందా అంటే అదీ లేదు.కూటమి పార్టీల మోసాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తాం.

# కాక రేపిన వార్త కేక!

◆ సీఎస్ఐలో కలం వీరుడిపై కేకలు ◆ నవభూమి వార్త కథనం భగ్గుమంది ◆ చించుకున్న పాదిరీ బిడ్డల గొంతులు




**ఆదోని,జూన్14 (నవభూమి ప్రతినిధి):** ఆదోని సీఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలోఆదివారం ఆరాధన అనంతరం పంచపాదిరీలలో ఒకరయిన సీ.ఎం. డానియేల్ కుమారులు, కుమార్తె నవభూమి ప్రతినిధి మేసా డేవిడ్‌ను చుట్టుముట్టి వార్త కథనంపై సారీ చెప్పాలని చిందులు తొక్కారు. వార్త కథనం ఎందుకు రాసి చర్చి గ్రూపులలో పెట్టావంటూ నానా యాగీ చేశారు. ఐతే మేసా డేవిడ్ ఎంతో తెలివిగా సంయమనం పాటించారు. భక్తులు వారిని వారించారు. చివరకు విసుగెత్తిన కొందరు పెద్దలు వారి ప్రవర్తనను ఖండించారు. ఇది పద్ధతి కాదని కూర్చొని మాట్లాడుకోవాలని దండిరచారు. ఒక జర్నలిస్టుగా రాసిన కథనంలో తప్పులుంటే ఖండన ఇవ్వాలే తప్పా ఇలా కేకలు వేయడం మంచిది కాదని హితభోద చేశారు. చర్చి లోపలి నుంచి మేసా డేవిడ్ బయటకు రావాలని, సారీ చెప్పాలని మంకు పట్టుపట్టారు. ముందస్తుగా ఒక పథక రచన మేరకు అల్లరి చేయడానికి కొందరు పాదిరి బిడ్డలను ఎగదోసారు. పోలీసులకుమేసా డేవిడ్ ఫిర్యాదు చేయగానే టూ టౌన్ పోలీసులు తక్షణమే చర్చి ప్రాంగణంలోకి వచ్చివారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. విచారణ చేశారు. వారంలో ఆరు రోజుల పాటు గమ్మున ఉంటారు. ఆదివారం వస్తూనే గొడవలకు దిగుతారు. క్రైస్తవులకు ఇది తగునా అంటూ పోలీసులు వారిని ప్రశ్నించారు. వార్త కథనం మీకు నిజంగా నష్టం కలిగించి ఉంటే పోలీసు స్టేషన్‌కు వచ్చి ఎందుకు ఫిర్యాదు చేయలేదని వారు ప్రశ్నించారు. లేదా ఆయన ఇంటికి వెళ్లి సమాధానంగా ఎందుకు అడగలేకపోయారని, కేవలం ఆదివారం చర్చిలో గొడవలు సృష్టించేందుకు వెళతారా అంటూ పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు వార్త కథనం ఎవరి మీద వచ్చిందో వారు స్పందించాలి. అవసరమనుకుంటే ఖండన ఇచ్చుకుంటారు. మరీ లేదంటే పరువు నష్టం కేసు ను కోర్టులో వేసుకుంటారు. అంతే తప్ప ఒక జర్నలిస్టుపై దౌర్జనకరమైన పద్ధతిలో అరిస్తే నష్టపోయేది ఎవరు? అసలు సీ.ఎం. డానియేల్ నేరుగా జర్నలిస్టును ఎదుర్కోలేక తన బిడ్డలను ఎగదోసాడా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఒక పాదిరి బిడ్డల పెంపకం ఇదా అంటూ పలువురు మాట్లాడుకోవడం కూడా గమనార్హం. ఆవు చేనులో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా? అంటూ మరి కొందరు వ్యాఖ్యానించసాగారు. అసలు వార్త కథనంలో ప్రత్యేకంగా ముగ్గురి గురువులు గురించి ఉందే తప్పా ఎక్కడా సీ.ఎం.డానియేల్ ప్రస్తావన రాలేదు. తమ నాన్నా ఏమయినా తప్పుగా మాట్లా డ డా చూపాలని కుమారులు కోరడం హాస్యస్పదం. మేసా డేవిడ్ మీద సోషల్ మీడియాలో వర్గల్‌గా పోస్టింగ్స్ పెట్టింది ఎవరు? ఐదుగురి గురువులలో సీ.ఎం. డానియేల్ పేరు ఉన్నది నిజం కాదా? వారికి తెలియదా? వారి కళ్లకు కనపడలేదా? ఒక జర్నలిస్టు మేసా డేవిడ్ మీద అకారణంగా ఇష్టానుసారంగా పోస్టింగులు పెడితే చూస్తూ కూర్చోవాలా? జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉంటుంది. తప్పులు చేస్తున్న వారిని ఎత్తి చూపుతూ వార్త రాయడం తప్పెలా అవుతుంది? ఒక జర్నలిస్టు మేసా డేవిడ్‌ను భయపెట్టే ప్రయత్నం జరుగుతోందా? ఒక్కటి మాత్రం నిజం. మేసా డేవిడ్ వెన్నులో.. పెన్నులో భయమన్నది లేదు. పంచపాదిరీలలో ఒకరైన సీ.ఎం. డానియేల్ ఒకటి గుర్తుంచుకోవాలి. తల దించుకునే తప్పుడు వార్తలు ఎన్నడూ రాయడు. తన 30 ఏళ్ల వృత్తిధర్మంలో మేసా డేవిడ్ కలం ఎన్నడూ వంకర వార్తలు రాయలేదు. రాయదు కూడా! ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛపై ఎవరైనా సరే దౌర్జన్యానికి పాల్పడాలనుకుంటే అటు తర్వాత చట్టపరంగా ఎదురయ్యే తీవ్ర పరిణామాలకు కూడా సిద్ధపడాలి.ఖబడ్దార్!!

## ఒత్తిడిని దూరం చేసే దివ్య సాధనం యోగ

### క్లస్టర్ ఇంచార్జ్ , మండూరు బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ళ శివమణి



**దెందులూరు జూన్ 15 నవభూమి :**యోగా నేటి ఆధునిక పరిస్థితుల్లో మనుషులు మానసిక ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో ఒత్తిడిని దూరం చేయడానికి యోగ ఒక దివ్య సాధనంగా ఉపయోగపడుతుందని టిడిపి నియోజవర్గ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ , మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ అన్నారు.యోగాంధ్రలో భాగంగా ఈరోజు వేగివాడ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామ ప్రజలతో కలిసి ఉత్సాహంగా యోగా సాధన చేశారు. యోగ యొక్క ప్రాధాన్యత వారికి వివరించారు. సింధు నాగరికత కాలం నుంచి నేటి వరకు యోగ మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ మహారోగ్యాన్ని ఇస్తుంది అని అన్నారు. నేడు గౌరవ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో యోగాలో మనం విశ్వ గురువుగా నిలుస్తోంది అని అన్నారు.ప్రతి ఒక్కరు యోగాని జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి పంది ప్రభావతి సూర్య చంద్ర రావు , యూనిట్ ఇంచార్జ శ్రీ చేకూరి భగవాన్ గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ శ్రీ మట్టా రామయ్య , స్కూల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యోగా ఒత్తిడిని దూరం చేసే మంచి సాధనం

### బిజెపి జిల్లా నాయకుడు మండూరి బుజ్జి గోపాల్



**దెందులూరు జూన్ 15 నవభూమి :**ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం ఉండాలనేది భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయమని దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గ్రామానికి చెందిన మండూరి బుజ్జి గోపాల్ అన్నారు.నేటి ఆధునిక పరిస్థితుల్లో మనుషులు మానసిక ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో ఒత్తిడిని దూరం చేయడానికి యోగ ఒక దివ్య సాధనంగా ఉపయోగపడుతుందని భారతీయ జనతా పార్టీ నియోజవర్గ నాయకులు, మండూరి బుజ్జి గోపాల్ అన్నారు.యోగాంధ్రలో భాగంగా గాలాయగూడెం పంచాయతీ పరిధిలో యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన యాగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామ ప్రజలతో కలిసి ఉత్సాహంగా యోగా సాధన చేశారు. యోగ యొక్క ప్రాధాన్యత వారికి వివరించారు. సింధు నాగరికత కాలం నుంచి నేటి వరకు యోగ మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ మహారోగ్యాన్ని ఇస్తుంది అని అన్నారు. నేడు గౌరవ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో యోగాలో మనం విశ్వ గురువుగా నిలుస్తోంది అని అన్నారు.ప్రతి ఒక్కరు యోగాని జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని మండూరి బుజ్జి గోపాల్‌కోరారు.ఈకార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు తోట ఆంజనేయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ దెందులూరు డైరెక్టర్ మద్దా దయానందరాజు ,టిడిపి భాజపా నాయకులు పాల్గొన్నారు.

## గన్నిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి



**దెందులూరు జూన్ 15 నవభూమి** :ఉంగుటూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసన సభ్యులు, డి సి సి బి చైర్మన్ మరియు అప్కాబ్ చైర్మన్ ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ గన్ని వీరాంజనీయులుకి కొల్లేరు ముద్దుబిడ్డ , పైడి చింతపాడు గ్రామానికి చెందిన దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు. కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ఉమాదేవి ముంగర గన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు

**దెందులూరు జూన్ 15 నవభూమి :**దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని గొరిపర్తి వారి శ్రీ అంకమ్మ తల్లి ఆలయం నందు ఈరోజు ఆదివారం సందర్భంగా ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు జరిగినాయి. అమ్మవారికి పసుపు కుంకాలు నైవేద్యాలతో చీరలతో సమర్పించడం జరిగినది అలాగే అమ్మవారికి కోళ్లు గొర్రెపోతును కూడా మొక్కులు ఇచ్చి మొక్కు తీర్చుకోవడం జరిగినది, గ్రామం అంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని వచ్చినటువంటి భక్తులు గ్రామ ఉపసర్పంచి గొరిపర్తి శివ కొండలరావు,మాజీ ఎంపీటీసీ గొరిపర్తి శ్రీను, కాటమయ్య అధిక సంఖ్యలో మహిళలు గుళ్ళపూడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



## పుష్కరాలు విజయవంతం చేస్తాం



**రాజమహేంద్రవరం-నవభూమి :** 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను అన్ని వర్గాల సహకారంతో విజయవంతం చేస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరంలోని ఛాంబర్ భవనంలో గోదావరి పుష్కరాలు, నగర సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రోన్ల సమీకృత సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి సమర్ధవంతంగా వినియోగించుకుంటామన్నా రు. చిరువ్యాపారులకు నష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సామూహిక వ్యాపారం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. గోదావరి నదీతీరంలో ఎక్కడ స్నానమాచరించినా పుణ్యమే అన్న విషయాన్ని భక్తుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. గోదావరి పుష్కరాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని వైసీపీ కేంద్ర కమిటీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. గత పుష్కరాల్లో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పుష్కరాల్లో భాగంగా చిరు వ్యాపారులకు నష్టం కలిగే చర్యలు తీసుకోకూడదని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. మూడు పాత మేజర్ డ్రైనేజీలను ఎస్‌టీపీ ప్లాంట్‌కు అనుసంధానించాలి అని సూచించారు. పవిత్ర గోదావరిలో స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఘాట్ల మార్గాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకుడు కంటిపూడి సర్వారాయుడు సూచించారు.

గోదావరి పుష్కరాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెద్ద ఎత్తున

## ఘనంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు జన్మదిన వేడుకలు








**దెందులూరు జూన్ 15 నవభూమి** :తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కీలక నాయకుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా టిడిపి నాయకులు కార్యకర్తలు కొక్కిరిగడ్డ అభిమానుల ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు జన్మదిన సందర్భంగా వారి అభిమానుల ఆధ్వర్యంలో వృద్ధులకు పేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొక్కిరిగడ్డ జయరాజు పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. పలువురు ప్రముఖులు రాజకీయ విద్య వైద్య ఆధ్యాత్మిక గురువులు కొక్కిరిగడ్డ జయరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున కొక్కిరిగడ్డ జయరాజు అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు డిమాండ్



**అనంతపురం జూన్ 15 నవభూమి** :అమరావతి ప్రాంతం మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, భారతి రెడ్డిలు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సాక్షి ఛానల్, పత్రికను వెంటనే బ్యాన్ చేయాలన్న డిమాండ్ తో ఇవాళ అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గ తెలుగు మహిళలు, తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసీపీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం సాక్షి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ అమరావతి ప్రాంత మహిళలను కించపరిచేలా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాసరావు జైలుకు వెళ్లి బెయిల్‌పై వస్తే అదేదో విజయం సాధించినట్లు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు చదువు రాకపోతే పక్కనున్న వారితో అయినా బెయిల్లో కండిషన్ ల గురించి తెలుసుకోవాలని చురకలంటించారు. అమరావతి ప్రాంతంపై మొదటి నుంచి మీ కుట్రలు కొనసాగుతున్నాయని, మహిళలను వేశ్యలుగా చిత్రీకరిస్తూ పైశాచికానందం పొందుతున్నారన్నారు. వెంటనే జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ సాక్షి ఛానల్ డిబేట్ లో మహిళలను అత్యంత నీచంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సాక్షి పత్రిక, టీవీ ఛానల్ ను బ్యాన్ చేయాలన్నారు. మరోవైపు జగపతి పబ్లికేషన్స్ యాజమాన్యంగా ఉన్న భారతి రెడ్డి కూడా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌కు స్వీకరించలేక పారిపోయారు

### మీరా.. తల్లికి వందనం, మంత్రి లోకేష్‌కు గురించి మాట్లాడేది



**అనంత పురం జూన్ 15 నవభూమి** :కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంటే.. దాన్ని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం విషయంలో మంత్రి నారా లోకేష్ పై చేస్తున్న విమర్శలను మీద ఆయన తీవ్రంగా స్పందించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను జమ చేసిందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. అందరికీ తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. మోసం చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదన్నారు. అప్పట్లో చాలా మందికి కోతలు విధించి.. ఏదో అందరికీ ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఈ పథకంపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు మీకు లేదన్నారు. గతంలో పాఠశాల నిర్వహణ, అభివృద్ధి కోసం ప్రతి విద్యార్థి నుంచి 2వేలు రూపాయలు తీసుకున్నారని.. అసలు ఆ డబ్బు ఏమైందో కూడా సమాధానం చెప్పాలన్నారు. తాము ముందే చెప్పినట్టుగా ఆ 2వేలు దేనికి ఖర్చు చేస్తున్నామనేది మంత్రి లోకేష్ చాలా స్పష్టంగా చెప్పారన్నారు. అయితే దాన్ని ఆయన్ని ఖాతాలోకి వేసుకుంటున్నారని ఏ విధంగా ఆరోపణలు చేస్తారన్నారు. అసలు దీనికి మీ వద్ద ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని నిలదీశారు. 24గంటల్లో దీనికి సమాధానం చెప్పమంటే వైసీపీ నాయకులంతా పారిపోయారన్నారు. కచ్చితంగా దీనిపై న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పాలని వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## ఆర్‌డిటి పరిరక్షణ కోసం పార్టీలకు

# అతీతంగా కలిసి వస్తున్నారు

◆ టిడిపి, వైసిపి, కాంగ్రెస్, జనసేన, ఇతర పార్టీల వాళ్లు మద్దతు ఇస్తున్నారు ◆ అంతలోపే ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ కానుంది త్వరలో శుభవార్త వింటాం





**అనంతపురం జూన్ 15 నవభూమి బ్యూరో** :ఆర్‌డిటి పరిరక్షణ కోసం ఆర్ డి టి సంస్థ ను కాపాడుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి వస్తున్నాయి. టిడిపి, వైసిపి, కాంగ్రెస్, జనసేన పార్టీలతో పాటు ఇతర పార్టీలు కూడ తమ మద్దతును సంపూర్ణంగా తెలియజేస్తున్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని, తలారి రంగయ్యను అభినందిస్తున్నానని మాజీ మంత్రి సిడబ్ల్యుసి కమిటీ సభ్యులు నీలకంఠాపురం రఘురారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో ఆర్డిటి పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు నీలకంఠాపురం రఘువీరారెడ్డి సంఘీభావం తెలిపారు. మాజీ ఎంపీ రంగయ్య తో పాటు ఆయన కూడా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా ఆర్డిటి సంస్థను కాపాడుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా సమ్మతం తెలుపుతున్నారన్నారు. ఆర్ డిటి సంస్థ కు ఏమన్నా ఇబ్బందులు కలుగుతాయని భావన ఉండడంతో ప్రజలు కన్నీళు పెడుతున్నారన్నారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నేతలు, ఎన్జీవో సంఘం నేతలు, కుల సంఘాల నేతలు అందరూ ఆర్డిటి సంస్థ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు అన్నారు. ముఖ్యంగా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ ప్రజలు విశ్వాసవంతులని గతంలో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం నుంచి తాను ఎమ్మెల్యేగా పని చేశానని మంత్రిగా కూడా ఉన్నానని ఇక్కడ ప్రజలు ఎంతో అభిమానించారని ఏదైనా మేలు చేస్తే వారి ప్రాణం ఉన్నంతవరకు గుర్తు పెట్టుకుంటారని కళ్యాణ్ దుర్గం ప్రజల్లో మంచి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. త్వరలో తాను కూడా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను కలిసి వారితో చర్చించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కేంద్ర హెూం శాఖమంత్రి అమిత్ షా ను కలుస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేసిన కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని కాబట్టి ఇంతవరకు ఆర్డిటి పట్ల ఆలస్యం చేయడం జరిగిందని తెలిపారు. తాము చేసే ప్రయత్నానికి లాభం చేకూరకపోయినా పర్వాలేదు గాని నష్టం జరగకూడదన్నారు. అంతలోపే శుభవార్త వింటామని ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ అవుతుందని తమ ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య నాకు మంచి మిత్రుడు అని తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆయన గ్రూపును అధికారిగా ఉన్నారన్నారు. అప్పటినుంచి రంగయ్య తో మంచి స్నేహ భావంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత 56 సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ తన పాదయాత్రకు రఘువీరారెడ్డి సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్డిటి సంస్థ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. గత 12 రోజులుగా చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి రాజకీయ పార్టీల నుంచి మంచి స్పందన లభిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఏఎస్పేట క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదం

◆ కారును ఢీకొన్న ఎక్సెల్ బైకు ఇద్దరికీ తీవ్ర గాయాలు ◆ వైద్యశాలకు తరలింపు ప్రమాద భరితంగా క్రాస్ రోడ్డు



**ఆత్మకూరు నవభూమి జూన్ 15** :ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై ఏఎస్పేట క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం కారును ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తున్నారు. వివరాల్లోకెళితే ఆదివారం ఉదయం ఏఎస్పేట క్రాస్ రోడ్డు వద్ద ఏఎస్పేటకు వస్తున్న కారు మలుపు తిరుగుతుండగా నెల్లూరు పాలెం నుంచి ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులు కారును గమనించ కుండా వేగంగా వచ్చి ఢీకొన్నారు. దాంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి పది అడుగుల పైకి గాలిలో లేచి నడిరోడ్డుపై పడ్డాడు. తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు, ఎస్ఐ నజీర్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకున్నారు. గాయపడిన వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక పెట్రోల్ బంకులో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించారు. ఆత్మకూరు మండలం వెంకట్రావు పల్లి ఎస్టీ కాలనీకి చెందిన పెంచలయ్య, శ్రీనివాసులు నెల్లూరు పాలెం నుంచి ద్విచక్ర వాహనం పై వస్తూ ఈ ప్రమాదానికి గురయ్యారనీ పోలీసులు స్థానికులు తెలిపారు. నెలరోజులు తిరగకముందే వెంకట్రావుపల్లి ఎస్టీ కాలనీకి చెందిన వ్యక్తులు ఇదే ప్రాంతంలో రెండవసారి ప్రమాదానికి గురయ్యారు. ఇటీవల కూలి పనులకు వెళుతున్న ఆటో ఏఎస్ పేటకు వస్తుండగా కారు ఢీకొన్న విషయం తెలిసిందే. అదే ప్రాంతంలో మళ్లీ వెంకటరావుపల్లికి చెందిన ఇద్దరు తీవ్ర గాయాలు కావడంపై తీవ్ర చర్చనీయాంశం అయింది. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి.. సిపిఎం నాయకులు లక్ష్మీపతి తరచూ ప్రమాదాలకు నెలవు గా మారిన ఏఎస్పేట క్రాస్ రోడ్డు వద్ద ఇకపై ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గంటా లక్ష్మీపతి కోరారు. రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో కలిసి నిర్ణయం తీసుకొని వెంటనే ఏర్పాట్లు చేయాలన్నారు.

## వైఎస్ షర్మిల రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని

# పిలుపునిచ్చిన కాంగ్రెస్ నాయకులు

◆ 24న ఒంగోలు పర్యటనకు భారీ ఏర్పాట్లు ◆ డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ◆ జిల్లా ఇన్చార్జి గౌతు సురేంద్రబాబు





**ఒంగోలు, జూన్ 15 (నవభూమి)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఈనెల 24వ తేదీన ఒంగోలు పర్యటించనున్న నేపథ్యంలో ఆమె పర్యటనను విజయవంతం చేయాలని జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఒంగోలు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్చార్జి గౌతు సత్యేంద్రబాబు మాట్లాడారు. వారు మాట్లాడుతూ, జూన్ 9 నుండి 29వ తేదీ వరకు షర్మిల రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా 24వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జరుగనున్న విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. రాష్ట్ర అనుబంధ సంఘాల నేతలు, ఇతర ముఖ్య నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని వారు వెల్లడించారు. షర్మిల పర్యటనను పురస్కరించుకుని రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లను జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రజాసమస్యలు, పార్టీ భవిష్యత్ ఉద్యమాలపై చర్చ జరగనుండగా, పార్టీలో సంస్థాగత నిర్మాణంపై షర్మిల దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. ఇదే సందర్భంగా పలువురు నేతలు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు టీ. నాగలక్ష్మి, రాష్ట్ర కేకేసి అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆర్. గౌస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి సుబ్బారెడ్డి, ఎస్సీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ వద్దండి మల్లికార్జున్ రావు, చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, లీగల్ సెల్ అధ్యక్షుడు సుదర్శన రవి, ఇతర నేతలు సుధీర్ వర్మ, ఉంగరాల శ్రీనివాసరావు, షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, విరిగినేని వెంకట నరసయ్య, పైనం మధు, బొడ్డు సతీష్, షేక్ మహబూబ్ వలి, టి. బుజ్జి, షేక్ హుస్సేన్, కొట్టు వరప్రసాద్ బాబు, దాసర రవి, వీ. రాజశేఖర్, మహేష్, గిడియన్, బి. జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా పరిష్కార వేదిక



**బాపట్ల-నవభూమి :** బాపట్ల, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల16న సోమవారం కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో , తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చు నని ఆయన తెలియ జేశారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలను నమోదు చేసు కోవచ్చని ఆయన తెలియజేశారు. అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి1100 టోల్ ఫ్రీ నెంబరుకు నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలియ జేశారు.

## అనారోగ్యంతో ఎస్తేరమ్మ మృతి

### మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే బీవీ

### భౌతికాయానికి నివాళులర్పించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు



**ఎమ్మిగనూరు,జూన్ 15 (నవభూమి)**:నందవరం మండలం హాలహర్వి గ్రామంలో యం పాలరాజు భార్య ఎస్తేరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,టిడిపి నాయకులు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని చరవాణిలో సంప్రదించగా,మృతి చెందిన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,మాజీ సర్పంచ్ దాసు,గ్రామ టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,సోషల్ మీడియా అధ్యక్షులు మణి కుమార్,టిడిపి నాయకులు మృతి చెందిన ఎస్తేరమ్మ భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మృతి చెందిన కుటుంబానికి మట్టి ఖర్చులకు ఎమ్మెల్యే బీవీ ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసినట్లు టీడీపీ నాయకులు తెలిపి,ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులుయం. ప్రభుదాసు,ఆటో ఆనంద్,ప్రతాప్, జాన్,జాకోబ్, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక కవిత్వ సారధి శ్రీశ్రీ

### ఘనంగా 42వ వర్ధంతి సభ



**బాపట్ల, జూన్ 14 (నవభూమి)**:తెలుగు ఆధునిక సాహిత్యానికి మార్గదర్శకుడైన మహాకవి శ్రీశ్రీ 42వ వర్ధంతి సందర్భంగా బాపట్ల జమేదారుపేటలోని సాహితీ భారతి కార్యాలయంలో ఘనంగా సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రజా కవి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలుగు ఆధునిక అభ్యుదయ సాహిత్యంలో శ్రీశ్రీ సరికొత్త ప్రభంజనాన్ని తీసుకువచ్చారు. ఆయన రచించిన మహాప్రస్థానం, ఖడ్గసృష్టి వంటి కవితా సంపుటాలు నేటికీ కవుల్లో నూతన స్ఫూర్తిని నింపుతున్నాయి" అని కొనియాడారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ, "శ్రీశ్రీ 'కదిలేది కదిలించేది, పెను నిద్దుర వదిలించేది, పరిపూర్ణ బ్రతుకిచ్చేది కావాలోయ్ నవ కవనానికి' అనే రచన ద్వారా ఆధునిక కవిత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు" అని వ్యాఖ్యానించారు. సంస్థ ఉపాధ్యక్షులు మద్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ, "శ్రీశ్రీ తన కవిత్వంలో కార్మికుల, కర్షకుల కష్టాలను, కన్నీళ్లను ఆవిష్కరించి సామాజిక చైతన్యానికి దోహదపడ్డారు" అని తెలిపారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ, "శ్రీశ్రీ దాదాపు 280 చిత్రాలకు వేయికి పైగా పాటలు రచించి, సినీ సాహిత్యంలో కూడా తనదైన ముద్ర వేసారు" అని పేర్కొన్నారు. ఈ సభలో ఏం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గు మల్లి, శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు పాల్గొని శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీశ్రీ సమాజ మార్పుకు కలంతోనే కవళించిన కాలజ్ఞుడు అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

## నేరస్తులకు కొమ్ముకాస్తున్న జగన్

### టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని

**బాపట్ల-నవభూమి** :జగన్ రెడ్డి నేరస్థులకు కొమ్ము కాస్తున్నారని మహిళలను కించపరచిన కొమ్మినేనిని వైసీపీ అధినేత ప్రోత్సహిస్తున్నారని టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని తెలిపారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఆదివారం టీఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై అనుచిత వాఖ్యలు చేసిన జగన్‌కు సంబంధించిన చానల్‌ను రద్దు చేయాలన్నారు. అసత్య కథనాలను ప్రసారం చేస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారన్నారు. జగన్ పైశాచిక ఆనందం కోసం రౌడీ మూకలను సైకోలను తయారు చేసే పార్టీగా వైకాపా ఉందన్నారు. రాజధాని నిర్మాణ పనులు పు:న ప్రారంభం అయ్యి అభివృధి జరుగుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఓర్చుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర ,కూచిపూడి జాన్సీ ,కట్ట సుజాత, నజ్మ, గిరిజ,రమా, లుధియ, జయ, వేమవరపు సుజాత ,మస్తంభి, ఇందు యనుముల రాంబాబు, పరిశా గోపి తదితర మహిళ నాయకులు పాల్గొన్నారు.



# సంయుక్త డీపీఆర్‌కు ఎన్‌హెచ్, మెట్రో శ్రీకారం



**విజయవాడ-నవభూమి :** 16వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు సంయుక్త డీపీఆర్ తయారుకానుంది. ఇప్పటికే జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) రూ.600 కోట్లతో 7 కిలోమీటర్ల మేర నిర్మించే నాలుగు వరసల సింగిల్ ఫ్లై ఓవర్‌కు, మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు 4.7 కిలోమీటర్ల మేర రూ.500 కోట్లతో నిర్మించే డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌కు డీపీఆర్‌లను వేర్వేరుగా తయారు చేశాయి. కానీ, ఫ్లై ఓవర్, మెట్రో ఎలివేటెడ్ కారిడార్స్ రెండూ వేర్వేరుగా ఎన్‌హెచ్ అభివృద్ధి చేయటం సాధ్యం కాదు కాబట్టి మెట్రో కారిడార్ వరకు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. ఎన్‌హెచ్, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ) మధ్య కుదిరిన ఏకాభిప్రాయం మేరకు డబుల్ డెక్కర్ ప్రతిపాదనకు అంగీకరించారు. డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాల్సిందిగా ఏపీఎంఆర్‌సీ నుంచి కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ (మోర్తు)కు ప్రతిపాదనలు అందాయి. ప్రస్తుతం ఈ అంశం మోర్తు దగ్గర పెండింగ్‌లో ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి గడ్కరీ మధ్య ఈ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినా మోర్తు నుంచి అధికారికంగా అనుమతులు రావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వటంతో ఇక ఆలస్యం కాకుండా ఉండేందుకు కంబైన్డ్ డీపీఆర్ తయారు చేయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఏపీఎంఆర్‌సీ అధికారులే కంబైన్డ్ డీపీఆర్‌ను తయారు చేయించాలని నిర్ణయించారు. బాలాజీ రైల్ కంపెనీ లిమిటెడ్ అనే సంస్థకు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం కంబైన్డ్ డీపీఆర్‌కు రూపకల్పన జరుగుతోంది.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాత లీల వరప్రసాద్‌ని పరామర్శించిన వేగేశన



**బాపట్ల-నవభూమి :** కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామంనికి చెందిన మాజీ ఎంపి పీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాత లీల వరప్రసాద్ గెండె ఆపరేషన్ చేయగా వారి ని పరామర్శించిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ . ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ కావూరి శ్రీనివాసరెడ్డి,గ్రామపార్టీ ప్రెసిడెంట్ యోమినేని శంకర్రావు,ఉదయగిరి రాంబాబు, మహేష్, పమిడిబోయిన శ్రీనివాసరావు, తాత దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తాండ్ర సాంబశివరావు




**బాపట్ల-నవభూమి :**నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ కుమారుడు షేక్ ఇమామ్ వివాహ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల జిల్లా నిజపట్నం మాజీ సైనికుల అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ కుమారుడు షేక్ ఇమామ్ , జరీనాల వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, సచివాలయ వ్యవస్థలో సర్వేయర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న నిజాంపట్నం అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్ మూడవ కుమారుడు షేక్ ఇమామ్ వివాహ వేడుకలు అంగరంగ వైభోగంగా జరపబడటం , ఆ యొక్క వివాహ వేడుకలలో బాపట్ల జిల్లా, పొన్నూరు, తెనాలి అసోసియేషన్ ల మాజీ సైనికుల ప్రతినిధులతో కలిసి పాల్గినటం సంతోష దాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలియ జేశారు. వివాహ వేడుకలలో రాష్ట్ర కమిటీ న్యాయ సలహా దారులు నారాయణం కమల్ కుమార్, బాపట్ల జిల్లా అధ్యక్షులు నజీర్ అహమ్మద్, ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి, ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, గౌరవాధ్యక్షులు ముహమ్మద్ ఆయుబ్ , పొన్నూరు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మస్తాన్, తెనాలి అసోసియేషన్ అధ్యక్షులు కనపర్తి మహారాజు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, రేపల్లె డివిజన్ అధ్యక్షులు సుభాని బెగ్, చెరుకుపల్లి అధ్యక్షులు టి సుబ్బారావు, చందోల్ అధ్యక్షులు దావూద్, బాపట్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, బాపట్ల అసోసియేషన్ సలహాదారులు తోట దుర్గా రావు, నిజాంపట్నం అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్, సీనియర్ మాజీ సైనికులు రుక్మదర రావు, షేక్ కరిముల్లా, డి వెంకటేశ్వర్లు, రేపల్లె సుబ్రహ్మణ్యం మొదలగు బాపట్ల జిల్లా వ్యాప్త మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి బసవన్న కొండవద్ద చిరుత పులి కలకలం

### అనారోగ్యంతో వంకలోనే ఉండి పోయిన చిరుత







**కోసిగి జూన్15 (నవభూమి) :**మండల కేంద్రమైన కోసిగి గ్రామ శివార్లలో గల బసవన్న కొండ వద్ద వంకతో చిరుత పులి ప్రత్యక్షం కావడం ఒక్క సారిగా కలకలం రేపింది చాలా ఏళ్లుగా చిరుత పులులు కోసిగి తో పాటు మండలం లోని పలు కొండలను స్థవరాలుగా చేసుకొని సంచరిస్తున్న విషయం అందరికి తెలిసిందే, అయితే ఆదివారం నాడు కనిపించిన చిరుత పులి మాత్రం నడవలేని పరిస్థితి లో ఉండడంతో ప్రజలు కూడా చిరుత పులిని మరి దగ్గరకు వెళ్లి చూస్తూ కేరింతలు కొట్టారు. ఏమైందో ఏమో తెలియదు కాని ఉదయం నుండి బసవన్న కొండ పరిసర ప్రాంతాల్లోని సంచరిస్తూ వంకలోనే ఉండి పోయింది.దీంతో.ప్రజలు దగ్గర నుండి చూస్తున్నప్పటి చిరుత పులి ఏమి అనక పోవడం తో పిల్లలు ,పెద్దలు మహిళలు పెద్దఎత్తున తరలి వెళ్లి చిరుత పులిని చూడడం జరిగింది. దీంతో చిరుత పులి తిరుగుతున్న సమాచారం లోకల్ పోలీసులకు, ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు ఫోన్ల ద్వారా తెలియజేశారు. వెంటనే జిల్లా ఫారెస్ట్ రేంజ్ శ్యామల జిల్లా డి టి ఎఫ్ రవిశంకర్ ఆదోని డివిజన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి తేజస్విని, కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి బీట్ ఆఫీసర్ అనురాధాలు చిరుత పులి ఉన్న పొలం దగ్గరకు చేరుకొని స్థానికుల సహాయం తో మొదట వలతో చిరుత పులిని బంధించి బోనులోకి ఎక్కించారు.అక్కడినుండి ఆదోని మీదుగా ఆత్మకూరు కు తరలించారు.శ్రీశైలం నుండి డాక్టర్ల బృందం బయలు దేరిందని, మధ్యలో ఎదురైతే చిరుతపులి కి చికిత్స చేయిస్తామని అధికారులు తెలిపారు.కొన్ని రోజుల తరువాత పై అధికారుల ఆదేశాల మేరకు తిరుపతికి తరలించడం జరుగుతుందని వారు తెలిపారు.చిరుత పులిని ఫారెస్ట్ అధికారుల్లో బోనులో తరలించడం తో రైతులు కోసిగి గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇందులో అధికారితోపాటు, పలువురు ఫారెస్ట్ సిబ్బంది కోసిగి నాయకులు తదితరులు పాల్గొన్నారు.చిరుతపులి ని చాకచక్యంగా బంధించి స్థానికులను పలువురు అభినందించారు.

# పరీవాహక ప్రాంతాలకు ఉప్పు నీటి సమస్య



**భీమవరం-నవభూమి :**జిల్లాలో ఆకివీడు, భీమవరం రూరల్, మొగల్తూరు మండలాల సాగు భూమి మురు గునీరు ఉప్పుటేరులోకి ప్రవహిస్తుంది. ఆక్రమ ణలకు గురికావడంతో అధిక వర్షాలు కురిస్తే జిల్లాలోని మూడు మండలాల శివారు ప్రాంత సాగు భూములు దెబ్బ తింటున్నాయి. ప్రధా నంగా ఆక్వా చెరువులు ముంపు బారిన పడు తున్నాయి. ఇటీవల ఇరిగేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. ప్రక్షాళన చేయాలను కున్నా ఆక్రమణలపై ఏమీ చేయలేకపోతు న్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇసుక మేటలు, పూడికతో ఉప్పుటేరు ప్రవాహం మందగించింది. డ్రెడ్జింగ్ ప్రతిపాదనలు పడకేశాయి. గత ప్రభు త్వం దీనిని పట్టించుకోలేదు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రెడ్జింగ్ కోసం రూ.9 కోట్లు మంజూరుచేశారు. ఫలితం గా నీటి ప్రవాహ వేగం పెరగనుంది. కొల్లేరుకు వరదలు వచ్చినప్పుడు ఎగువ ప్రాంతాలు, పరిసర గ్రామాలు ముంపుబారిన పడకుండా ఉండేందుకు కాస్తయినా దోహదపడుతుంది. అయితే ఇప్పుడు సర్వే నిర్వహించి కబ్జాలు తొల గిస్తే ఉప్పుటేరు వెడల్పు అవుతుంది. కృష్ణా, పశ్చిమ జిల్లాల పరిధిలోని పరివాహక మం డలాల సాగు భూములకు రక్షణ ఉంటుంది. కొల్లేరు ముంపు భయం తొలగుతుంది. ఆ దిశగా అధికారులు కసరత్తు చేయాలి.నిధులు అంతంతేవాస్తవానికి కూటమి ప్రభుత్వం కేటాయిం చిన రూ.9 కోట్లు సరిపోవు. పూర్తి డ్రెడ్జింగ్‌కు రూ.30 కోట్లు అవసరం. ఈ మొత్తంతో పనులు చేస్తేనే ఉప్పుటేరులో కొన్నేళ్లపాటు నీటి ప్రవా హం సవ్యంగా సాగుతుంది. గత ఖరీఫ్‌లో అధిక వర్షాలకు ఆకివీడు మండలంలో సాగు భూములు ముంపుబారిన పడ్డాయి.ఉప్పుకయ్య కొల్లేరు ప్రవాహం నిలిచిపోయిన సందర్భంలో ఉప్పుటేరు నుంచి సముద్రపు నీరు ఎగదన్నుతోంది. దీనివల్ల పరిసర ప్రాంత భూములు, కొల్లేరు సరస్సుకు ఉప్పు సమస్య వెంటాడుతోంది. మరోవైపు కొల్లేరు ఎగువ ప్రాంతంలో రొయ్యల సాగు చేస్తున్నారు. గతంలో చేపల సాగు ఉండేది. అంతకు ముందు వరి సాగుకు ప్రాధాన్యం ఇచ్చేవారు. తరచూ కొల్లేరు నుంచి ఉప్పుటేరు మీదుగా ప్రవాహం లేకపోవడంతో ఎగువ ప్రాంతాలు ముంపుబారిన పడుతూ వస్తున్నాయి. వరి చేలు దెబ్బ తింటున్నాయి. వానా కాలంలో రైతులు పంటను కోల్పోతున్నారు. దీంతో చేపల చెరువు సాగుకు రైతులు మొగ్గు చూపారు. ఇటీవల కాలంలో కొల్లేరు ఎగువ ప్రాంత రైతులు రొయ్య సాగుకు ఆసక్తి చూపుతున్నారు. వేలాది ఎకరాల్లో రొయ్య సాగు విస్తరించింది. ఫలితంగా ఉప్పునీరు కొల్లేటిలోకి చేరుతోంది. ఇలా సముద్రం నుంచి ఒకవైపు, ఎగువ ప్రాంతాల నుంచి మరోవైపు ఉప్పునీరు కొల్లేరు సరస్సులోకి చేరుతోంది. ఇది భవిష్యత్తులో సరస్సుకు ప్రమాదం తేనుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. రెగ్యులేటర్‌లే ప్రాధాన్యంపరీవాహక ప్రాంతాలకు ఉప్పు నీటి సమస్య కొల్లేరు సరస్సు భవిష్యత్తులో ఉప్పుకయ్యగా మారకుండా ఉండాలంటే ఉప్పుటేరుపై రెగ్యులేటర్‌లు నిర్మించాలి. కొల్లేరులో అవసరమైనప్పుడు నీటిని నిల్వ చేసుకోవడానికి దంపగడప వద్ద రెగ్యులేటర్ ఏర్పాటుచేయాలి. ఉప్పుటేరులోకి సముద్రపు నీరు ఎగదన్నకుండా ముఖద్వారం మోళ్లపర్రు వద్ద మరో రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలి. ఉప్పుటేరు మధ్యభాగంలోనూ మరో రెగ్యులేటర్ నిర్మాణం చేపడితే యనమదుర్రు డ్రెయిన్‌లలోకి ఉప్పుటేరు నుంచి ఉప్పు నీరు ఎగదన్నకుండా ఉంటుంది. వైసీపీ హయాంలో మూడు రెగ్యులేటర్‌లను నిర్మించనున్నట్టు హడావిడి చేశారు. మోళ్లపర్రు వద్ద రెగ్యులేటర్‌కు జగన్ శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్‌లు టెండర్‌లు వేయలేదు. అవన్నీ ఇప్పుడు రద్దయ్యాయి. కొత్తగా మళ్లీ ప్రతిపాదనలు చేస్తేనే ఉప్పుటేరుపై రెగ్యులేటర్‌ల నిర్మాణం సాధ్యపడుతుంది. కొల్లేరు సరస్సుతోపాటు, ఉప్పుటేరు పరివాహక ప్రాంతాలు సురక్షితంగా ఉంటాయి.

### తల్లికి వందనం నగదు జమతో

# తల్లిదండ్రుల్లో సంతోషం



**ముదినేపల్లి-నవభూమి :**ముదినేపల్లి మండలం వణుదుర్రులో ఆనందం వెల్లివిరిసింది. ఆ గ్రామంలో 99.5శాతం విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరింది. గ్రామ యూపీ పాఠశాలలో 74 మంది విద్యార్థుల తల్లిదండ్రులు తల్లికి వందనం లబ్ధి పొందేందుకు అర్హత సాధించడం విశేషం. గ్రామంలో ముగ్గురు పిల్లలు కలిగి ఉన్న ఏడు కుటుంబాల వారు ఈ పథకం లబ్ధి పొందారు. గ్రామానికి చెందిన భట్టురాజు, శ్రీవాణి కుటుంబం, చిట్టిబొమ్మల రాముడు, సీతామహలక్ష్మి కుటుంబం, గుర్రుపు శివసుబ్రమణ్యం పద్మ కుటుంబం, దారం అప్పన్న, సుకన్య కుటుంబం, ప్రత్తిపాటి అరుణ, తాడంకి సురేష్, వెంపా అచ్యుత్య కుటుంబాలకు చెందిన ముగ్గురు పిల్లల చొప్పున తల్లికి వందనం లబ్ధి చేకూరింది. ఈ లబ్ధి పొందిన వారిలో ఇద్దరు పిల్లలు కల్గిన కుటుంబాలు 22 ఉన్నాయి. గతంలో అమ్మఒడి పథకం కింద 45 శాతం పిల్లలు మాత్రమే ప్రయోజనం పొందేవారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆ గ్రామంలోని అర్హులైన వారందరికీ తల్లికి వందనం ప్రయోజనం కలిగింది.ఒకే కుటుంబంలో నలుగురికి తల్లికి వందనం తణుకు రూరల్ మండలం మండపాకకు చెందిన సుంకర సత్తిబాబు, దేవి దంతులకు ఐదుగురు ఆడపిల్లలు ఉన్నారు. వ్యవసాయాధారంగా జీవించే ఆ దంపతులు వారందరినీ గ్రామంలోని ప్రభుత్వ బడులలో చదివిస్తున్నారు. వీరిలో పెద్ద కుమార్తెను చదువు మాన్పించి ఇంటి పనిలో వుండగా మిగిలిన నలుగురు కుమార్తెలు ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారు. సుంకర దుర్గాభవాని 9వ తరగతి, మహేశ్వరి 8వ తరగతి, యల్లారి 6వ తరగతి, రేణుక అపర్ణ 2వ తరగతి చదువుతున్నారు. వీరందరూ తల్లికి వందనం పథకానికి అర్హత సాధించడంతో ఆ నలుగురు ఆడ బిడ్డలకు సంబంధించిన తల్లి బ్యాంక్ ఖాతాలో నగదు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఫిర్యాదుల స్వీకరణకు మార్గదర్శకాలు ఇలా.. తల్లికి వందనం ఆర్థికసాయం పథకానికి అనర్హులైన విద్యార్థుల జాబితాల్లో తమ పిల్లల పేర్లున్నాయని తల్లిదండ్రులు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో వీటిని స్వీకరించే ప్రక్రియపై డీఈవో వెంకటలక్ష్మమ్మ శనివారం మార్గదర్శకాలు విడుదల చేశారు. సంబంధిత సచివాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్లు/ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సెక్రటరీలు ఎన్‌బీఎం పోర్టల్‌లో లాగిన్ అయి సర్వీస్ రిక్వెస్టులో గ్రీవెన్స్‌ను రైజ్ చేయాల్సి ఉంటుందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ఆప్షన్‌ను అందుబాటులోకి తెచ్చారని వివరించారు. సాంకేతిక కారణాల వల్ల తాత్కాలికంగా ఇనెలిజిబుల్ (అనర్హత)గా కనిపిస్తున్న వారి వివరాలను ఆఫ్‌లైన్ రిజిస్టర్‌లో నమోదుచేయాలని ఆదేశించారు. గ్రీవెన్స్ నమోదు చేసిన తర్వాత ఆరు స్టెప్ వాలిడేషన్ ప్రక్రియద్వారా విద్యార్థి అర్హతపై స్పష్టత వస్తుందన్నారు. సంబంధిత కారణాలను పరిశీలించి, తగిన ఆధారాలతో దరఖాస్తును సమర్పించాల్సిఉంటుందని సూచించారు. ఈ ప్రక్రియను జిల్లాలోని అన్ని గ్రామ/వార్డు సచివాలయాల్లో నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి వచ్చే ఏ ఒక్క ఫిర్యాదును నమోదు చేయకుండా వెనక్కి పంపరాదని స్పష్టం చేశారు. ఈ పథకం అమలులో పాఠశాల విద్యాశాఖ, సచివాలయ సిబ్బంది, సంబందిత శాఖలు సమన్వయంతో పనిచేసి, పథకాన్ని విజయవంతంగా అమలుచేయాలని ఆదేశించారు. ఈ మేరకు తల్లితండ్రులకు సరైన మార్గదర్శకత్వంచేసే బాధ్యత స్థానిక డీవైఈవోలు, ఎంఈవోలపై ఉందని వివరించారు. అభ్యంతరాలు స్వీకరించే గడువు ఈనెల 20వరకు ఉందని, వాటిని పరిశీలించి, అర్హతలు కలిగిన లబ్ధిదారుల అదనపు జాబితాను ఈనెల 21నుంచి 28వ తేదీవరకు జరుగుతుందని, తుదివిడత నగదు జమప్రక్రియ జూలై 5న జరుగుతుందన్నారు.ప్రతి ఇంటిలోనూ పండుగ : మంత్రి నిమ్మల రాష్ట్రంలో బడులు తెరిచినరోజునే తల్లికి వందనం పేరుతో ప్రభుత్వం ఎంతమంది చదువుకునేపిల్లలు ఉంటే అందరికీ రూ.13వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయడంతో ప్రతీ ఇంటిలోనూ పండుగ వాతావరణం సంతరించు కుందని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టణంలో జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను మంత్రి శనివారం కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌కు తల్లికి వందనంపై మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ఈ పథకం కింద 67 లక్షల మంది చదువుకునే పిల్లలకు రూ.10.651 కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు. పాలకొల్లును రాష్ట్రంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు జీవీ, నాయకులు వల్లభు శ్రీనివాస్, తమ్మినీడి సత్యనారాయణరావు, కర్నేన గౌరునాయుడు, గాది వెంకన్న, చినమిల్లి గణపతిరావు, అధికారులు ఉన్నారు.వలంటీర్ల అవగాహన లోపంతో పలువురికి పథకం దూరం.నగర పంచాయతీ పరిధిలో వలంటీర్లు అవగాహన లోపంతో ఇంటి కొలతలు సక్రమంగా చేయకపోవడంతో ప్రస్తుతం లబ్ధిదారులు తల్లికి వందనం పథకానికి దూరమయ్యారని జనసేన పట్టణ అధ్యక్షుడు పిల్లా బాబులు అన్నారు. శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ టెక్నికల్ ఉద్యోగులు చేయాల్సిన సర్వే వలంటీర్లతో చేయించడం వల్ల అనుభవం లేకపోవడంతో బిల్డింగ్ కాంపౌండ్ వాల్ కొలతలు కొలిచి అధికపన్నులు వేయించడం వల్ల ఈ పథకానికి అడ్డంకిగా మారడంతో లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం నిబంధనల మేర బిల్డింగ్ ప్లింత్(పునాది గోడలు) ఏరియా కొలిచి దాని ప్రకారమే పన్నులు వేయాల్సి ఉందన్నారు. అందుకు విరుద్ధంగా బిల్డింగ్ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ కొలతలు తీయడం వల్ల కొంతమంది లబ్ధిదారులను జాబితానుంచి తొలగించారు. తప్పుడు కొలతల కారణంగా వృద్ధాప్య పింఛన్లు నష్టపోతున్నారన్నారు. ఈవిధంగా ప్రభుత్వ పథకాలను పట్టణ ప్రజలకు అందకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని విమర్శించారు. అధికారులు చేసిన తప్పిదానికి లబ్ధిదారులు నష్టపోయారని, వారందరికి న్యాయం చేయాలన్నారు.

# చట్టాలను అతిక్రమించవద్దు

**గిద్దలూరు-నవభూమి :**ప్రతి ఒక్కరూ చట్టాలను అతిక్రమించవద్దని జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయ సేవాధికార చైర్‌పర్సన్ ఎ.భారతి అన్నారు. శనివారం పట్టణంలోని సబ్ జైలును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసమయంలో ఉన్న విచారణ ఖైదీలను, డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు. ఆ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత సబ్ జైలులో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. మంచి చెడులను గ్రహించే విచక్షణా జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. కుటుంబసభ్యుల మధ్య సత్సంబంధాలు మెరుగుపడ్డాని, అవి కొరవడిన రోజు మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నం అయినపుడు సమాజంలో శాంతి ఉండదన్నారు. ఆవేశంతో విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి నిగ్రహం కోల్పోయి నేరాలకు పాల్పడుతున్నారని, అలాగే మత్తు పదార్థాలకు బానిసైన యువత ఆరోగ్యాన్ని నష్టం చేసుకోవడమేకాక కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని ఆమె అన్నారు. బెయిల్, అరెస్టు, ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాలు, ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ షేక్ ఇబ్రహీంషరీఫ్, గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ది ఫస్ట్‌క్లాస్ కె.భరత్‌చంద్ర, సబ్ జైలు సూపరింటెండెంట్ యు.లింగారెడ్డి, న్యాయవాది సీహెచ్ పోలయ్య, పారా లీగల్ వలంటీర్ అద్దంకి మధుసూదన్‌రావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.మార్కాపురం : జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎ.భారతి శనివారం మార్కాపురం సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆ మె సబ్‌జైల్ పరిసరాలను పరిశీలించారు. ప్రధానంగా కిచెన్, పారిశుధ్య పరిస్థితి, ఖైదీల వసతి తదితర అంశాలపై పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదిని పెట్టుకోలేకుంటే మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు. వారిలో మార్పు వచ్చే విధంగా జైలు సిబ్బంది పని చేయాలని సూచించారు.

## 16న యాడికిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### యాడికి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, జూన్ 15 నవభూమి :**ఈనెల 16వ తేదీన సోమవారం యాడికిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని యాడికి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (%ుణ%) కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావా లన్నారు. యాడికి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతపురం కలెక్టరేట్లో గ్రీవెన్స్ స్వీకరణ ఉండదని, ప్రజలు గమనించాలన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

## మేరుగ నందిగంలకు జన్మదిన వేడుకలో రామయ్య




**బాపట్ల - నవభూమి :** వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ జన్మదినం సందర్భంగా బాపట్ల వైసీపీ కార్యాలయంలో బాపట్ల వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య లు కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య మాట్లాడుతూ జిల్లా రధసారథిగా మేరుగ నాగార్జున వైసీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, చింతల రాజశేఖర్, తన్నీరు అంకమ్మరావు, బడుగు ప్రకాష్ పి. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు అభ్యున్నతికి సీపీఐ నిరంతరం కృషి


### సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ



**బాపట్ల-నవభూమి :**కార్మికుల అభ్యున్నతికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. బాపట్ల పట్టణంలో సీపీఐ ది కిరాణా సిమెంట్ శాఖ మహాసభ ఆదివారం స్థానిక పోలేరమ్మ గుడి సమీపంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కార్మికుల అండ సిపిఐ ది కిరాణా సిమెంట్ ముఠా యూనియన్ శాఖ నూతన కార్యదర్శిగా కీర్తి మురళి ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. కార్మికులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ఏ సమస్య ఉన్నా పరిష్కరించే దిశగా పనిచేయాలని చెప్పారు. ఈ మహాసభలో సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాసు, సిపిఐ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, కంచర్ల యేసురత్నం, ఎలమంద, జాన్సన్, రంగారెడ్డి, పూర్ణ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమాసుపై చర్యలు తీసుకోవాలి

### నేషన్ హ్యూమన్‌రైట్స్ ఉపాధ్యక్షులు తురిమెళ్ల అమ్మేశ్వరావు



**బాపట్ల-నవభూమి :** దళితులను హేళనగా మాట్లాడిన బాపట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తమాసు సత్యన్నారాయణపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో నేషనల్ హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తురిమెళ్ల అమ్మేశ్వరరావు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా అమ్మేశ్వరావు మాట్లాడుతూ సత్యన్నారాయణ కుల అహంకారంతో దళితులను బీదలు ముండా కొడుకులు అని మీడియా ముఖంగా సంబోధించాడని తెలిపారు. వివరాలతో పోలీసులకు పిర్యాదు చేశానని చెప్పారు. దళిత ఉద్యోగులను కించపరిచే విధంగా తనకు ఇష్టానుసారంగా మాట్లాడి లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. కొత్తమాసు సత్యన్నారాయణపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర డీజీపీకి పిర్యాదు చేస్తానని అమ్మేశ్వరావు పేర్కొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ | సోమవారం | 16,జూన్,2025



# జిల్లాలో విస్తరణను కుదించేలా తెలంగాణ ఎన్‌హెచ్ ప్లాన్

**విజయవాడ-నవభూమి:** హైదరాబాద్-విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణలో వివాదం తలెత్తింది. ఈ జాతీయ రహదారిని ఆరు వరసలుగా విస్తరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన డీపీఆర్ కూడా హైదరాబాద్ ఎన్‌హెచ్ అధికారులు రూపొందిస్తున్నారు. ఈ డీపీఆర్‌లో ఎన్టీఆర్ జిల్లాలో తెలంగాణ ఎన్‌హెచ్ అధికారులు భారీగా కోత పెట్టారు. ఈ జాతీయ రహదారిని అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) వరకు ఆరు వరసలుగా విస్తరించనున్నట్లు చెప్పారు. దీనిపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్-65ను ఓఆర్ఆర్ వరకు విస్తరించటం అర్థరహితమని వ్యాఖ్యానించారు. ఇదేమీ అమరావతి-హైదరాబాద్ రోడ్డు కాదని, దానికి వేరే ప్రణాళికలు ఉన్నాయన్నారు. హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులను గొల్లపూడి నుంచి విజయవాడ పశ్చిమ బైపాస్‌కు అనుసంధానించాల్సిందేనని ఆయన పట్టుబట్టారు. ఈ మేరకు డీపీఆర్ రూపొందించాలంటున్నారు. ఈ అంశాన్ని తాను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని ఆయన చెప్పారు. ఎన్‌హెచ్ అధికారులతో సమావేశం ఎన్‌హెచ్-65 విస్తరణకు సంబంధించి విజయవాడ వేదికగా శుక్రవారం ఎన్‌హెచ్ అధికారులతో ఎంపీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు జాతీయ రహదారిని గొల్లపూడి వరకు విస్తరించడమే సబబు అనే అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. వాస్తవానికి గొల్లపూడి మైలురాయి సెంటర్ వరకు ఆరు వరుసలుగా విస్తరిస్తేనే బాగుంటుంది.

## మీడియా ఫోటోగ్రాఫర్ నాగేశ్వరరావు సేవలు ఎనలేనివి

### బీజేడబ్ల్యు అధ్యక్షుడు బొద్దుకూరి ధనరాజ్





**బాపట్ల-నవభూమి :** మీడియా ఫోటోగ్రాఫర్ సీనియర్ జర్నలిస్ట్ నాగేశ్వరరావు సేవలు మరువలేం అని బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుకూరి ధనరాజ్ తెలిపారు. ఇటీవల నాగేశ్వరరావు అకస్మికంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన స్వగృహంలో దశదిన కర్మ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధనరాజ్ మాట్లాడుతూ నాగేశ్వరరావు ఐదు దశాబ్ధాలుగా మీడియా రంగంలో ఫోటోలు తీస్తూ ఎంతో ప్రాచుర్యం పొందారన్నారు. ప్రముఖుల ఫోటోలు తీయటంలో నాగేశ్వరావు కృషి ఎనలేనిదన్నారు. సమయం ఏద్కెనా వాతావరణ పరిస్థితులు ఏలా ఉన్నా నాగేశ్వరరావు కార్యక్రమం జరుగుతుందంటే వెళ్లే వారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరిని ప్రేమగా పలకరిస్తూ చిరునవ్వుతో ఉండే నాగేశ్వరరావు మృతి బాపట్ల జర్నలిస్టులకు తీరని లోటు అన్నారు. అనంతరం యూనియన్ తరుపున రూ.10 వేలు నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యకులు మేధా శ్రీనివాసరావు, కోశాధికారి కరీం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఉప్పాల శ్రీనివాసరావు,ఉమామహేశ్వరరావు, సభ్యులు ఆనంద్,సురేష్, షాజు తదితరులున్నారు.

## రీసర్వే పాపం.. రైతులకు శాపం



**ఏలూరు-నవభూమి :** వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీసర్వే అస్తవ్యస్తం కారణంగా ఇప్పటికీ అన్నదాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భూసర్వే కారణంగా ఇద్దరు నుంచి 10 మంది దాకా రైతులకు జాయింట్ ఎలీపీఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) నంబర్లు ఇచ్చారు. జాయింట్ ఎల్పీఎంలు ఉన్న రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడం లేదు. పట్టాదారుడి పేరుపైనే పాసు పుస్తకాలు పక్కాగా ఉంటేనే బ్యాంకు రుణాలు ఇస్తున్నారు. వైసీపీ పాలనలో చేపట్టిన భూములు రీసర్వే రైతులకు శాపంగా మారింది. ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఏలూరు మండలంలో మాదేపల్లి, కోమటిలంక, పంచాయతీలలో భూముల రీసర్వే చేపట్టారు. రీసర్వే కారణంగా భూముల్లో భారీ వ్యత్యాసం వచ్చింది. దీంతో ఇద్దరు నుంచి ఐదుగురికి కలిపి పాసు పుస్తకం ఇచ్చారు. మాదేపల్లి గ్రామంలో 1,507 ఎకరాలు, కోమటిగుంట లంక గ్రామాల్లో 1,610 ఎకరాల్లో సర్వే పూర్తయింది. జాయింట్ సీల్పీసీలు రావడంతో ఇద్దరు నుంచి ఐదుగురి దాకా రైతులకు కలిసి పాసుపుస్తకాలు ఇచ్చారు. దీంతో రైతులు రీసర్వేపై అప్పట్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రైతుల వద్ద ఉన్న పట్టాదారు పుస్తకానికి, రీసర్వే చేసిన తరువాత జగనన్న పేరుతో ఇచ్చిన పాస్ పుస్తకాల్లో భూ విస్తీర్ణంలో భారీ తేడాలు ఉండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాయింట్ ఎల్పీఎంలతో రైతులకు ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పెట్టుబడి సహాయ పథకాలు దూరమయ్యే పరిస్థి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేయడంతో రీసర్వే భూములను తిరిగి సర్వే చేసి రెవెన్యూ రికార్డులను చక్కపెట్టే పనిలో అధికారులు ఉన్నారు. ఈ మేరకు రెవెన్యూ, సర్వే అధికారులు రీ సర్వేని పూర్తిచేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈనెల 30వ తేదీలోగా సర్వే పూర్తిచేయాల్సి ఉంది.

## చేనేతలకు అండగా ప్రభుత్వం ఎమ్మెల్యే కొండయ్య



**దేశాయిపేట-నవభూమి :** చీరాల చేనేతలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య పేర్కొన్నారు. చీరాల కుప్పడం చీరకు జాతీయ గుర్తింపు లభించిన నేపథ్యం లో శనివారం వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేటలో టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు, చేనేతలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కొండయ్య ముందుగా గ్రామంలోనే మగ్గాలను పరిశీలించి చీర తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చేనేత రంగం సంక్షోభంలో ఉండగా పూట గడిచేందుకు నేతన్నలు అవస్థలు పడినట్లు చెప్పారు. వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం రంగం తరువాత అంతటిప్రాధాన్యత కలిగి నది చేనేత రంగమేనన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ చేనేతల చేయి విడిచిపెట్టమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో సాధ్యమైనంత వేగంగా హ్యాడ్ లూమ్ పార్కు ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నేతన్న చీరకు గుర్తింపు వచ్చేందుకు కృషిచేసిన ముఖ్య మంత్రి, ఎమ్మెల్యేలకు చేనేతలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్‌లూమ్ చైర్మన్ సజ్జా హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, చేనేత నాయకులు, కార్మికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం.. పేదల ఇంట ఆనందం



**రాచర్ల-నవభూమి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం పథకం మండలంలో 4,269 మందికి వర్తించింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబంలో ముగ్గురు, నలుగురు పిల్లలు ఉన్నప్పటికీ డబ్బులు జమ అయ్యాయి. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆకవీడు-1 పంచాయతీలో మొత్తం 509 మందికి గాను 461 మంది అర్హులు, 48 మంది అనర్హులుగా, ఆకవీడు-2లో 190 మందికి గాను 175 మంది అర్హులు, 15 మంది అనర్హులు, చోళ్లవీడులో 418 మందికి గాను 360 మంది అర్హులు, 58 మంది అనర్హులు, చినగానిపల్లెలో 242 మందికి గాను 218 మంది అర్హులు, 24 మంది అనర్హులు, జేపీ చెరువులో 303 మందికి గాను 273 మంది అర్హులు, 30 మంది అనర్హులు, అనుమలపల్లెలో 413 మందికి గాను 355 మంది అర్హులు, 58 మంది అనర్హులు, రాచర్ల-1లో 619 మందికి గాను 506 మంది అర్హులు, 113 మంది అనర్హులు, రాచర్ల-2లో 197 మందికి గాను 169 మంది అర్హులు, 28 మంది అనర్హులు, అనుమలవీడులో 376 మందికి గాను 311 మంది అర్హులు, 65 మంది అనర్హులు, సోమిదేవిపల్లిలో 161 మందికి గాను 135 మంది అర్హులు, 26 మంది అనర్హులు, గుడిమెట్టలో 382 మందికి గాను 315 మంది అర్హులు, 67 మంది అనర్హులు, సత్యవోలులో 215 మందికి గాను 195 మంది అర్హులు, 20 మంది అనర్హులు, యడవల్లిలో 244 మందికి గాను 183 మంది అర్హులు, 61 మంది అనర్హులుగా గుర్తింపపడ్డారు. మండలస్థాయిలో 4269 మందికి గాను 3656 మంది అర్హులు, 613 మంది అనర్హులుగా గుర్తించారు. ముగ్గురికి, నలుగురికి కూడా తల్లికి వందనం వర్తించినట్లు తెలిపారు. అనర్హులుగా గుర్తింపబడ్డ వారికి త్వరలో తల్లికి వందనం వర్తిస్తుందని, అంతేకాకుండా వివిధ కారణాల చేత తల్లికి వందనం వర్తించని వారికి కూడా వర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎంఇఒ వి.గిరిధరశర్మ తెలిపారు.కంభం, అర్ధవీడు మండలాల్లో కంభం : ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం వర్తింప చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చారు. శుక్రవారం పాఠశాలలు ప్రారంభించిన రోజే తల్లుల ఖాతాల్లోకి డబ్బులు వేయడంతో ఆయా కుటుంబాల వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్తున్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అజెండాతల్లికి వందనం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే కందుల ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. తల్లికి వందనం పథకం కింద లబ్ధిదారులైన పలువురి ఇళ్లకు శనివారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెళ్లి పలుకరించారు. ముఖ్యంగా వారి అనుభూతులను అడిగి తెలుసుకున్నారు. మూడు నుంచి ఐదు మంది పిల్లలు ఉన్న మహిళలకు అందరికీ రూ.13వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో శుక్రవారం నగదు జమ కావడం ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారుల ఆయనకు తెలిపారు. పిల్లల చదువులు ఇక తమ కుటుంబాలకు ఏమాత్రం భారం కాదని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆవుల అల్లూరమ్మ ఇంటిలో ఐదు మంది పిల్లలుంటే వారికి ఒక్కొక్కరికి రూ.13 వేల చొప్పున మొత్తం రూ.65 వేలు నగదు వచ్చినట్లు తెలిపారు. తమకు పక్కా గృహం లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలపడంతో తాను తప్పకుండా ఇంటిని మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చిన్నారులకు చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ అమ్మఒడి పేరుతో రూ.15 వేలు ఇస్తానని చెప్పి గెలిచాక జగన్‌రెడ్డి కేవలం ఒక్కరికి మాత్రమే రూ.13 వేలు అందించినట్లు గుర్తు చేశారు. చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం వర్తించేలా చేశారని కందుల పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఏఈలు ఉమామహేశ్వరరావు, భూపాల్‌రెడ్డి, సచివాలయాల సిబ్బంది, టీడీపీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, కౌన్సిలర్ షేక్ చిన్నషెక్షావలి పాల్గొన్నారు.పిల్లల భవిష్యత్‌కు బంగారుబాట ప్రజా ప్రభుత్వం విద్యార్థుల కోసం తల్లికి వందనం పథకం విద్యార్థుల భవిష్యత్‌కు బంగారుబాట వేస్తుందని సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య అన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం అందించడంతో లబ్ధిపొందిన చిన్నారులు, వారి తల్లులు 5వ వార్డులో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమం 5వ వార్డు ఇన్‌చార్జి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగ్గా విద్యార్థులు, వారి తల్లులు పాల్గొన్నారు.చంద్రబాబుకు కృతజ్ఞతలు గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం ద్వారా తమ కుటుంబంలో ఒక్కరికే లబ్ధి చేకూరింది. ప్రస్తుత ప్రభుత్వంలో మా ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం వర్తించింది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. జగన్ హయాంలో ఒక్కరికే డబ్బులు జమ అయ్యాయి. చంద్రబాబు ప్రభుత్వం ముగ్గురు పిల్లలకూ పథకం వర్తింప చేసింది.కంభం తెలుగువీధికి చెందిన ఉయ్యాలవాడ నరేంద్రప్రసాద్ దంపతులకు ముగ్గురు సంతానం. వీరు కూరగాయలు అమ్మి జీవిస్తుంటారు. పిల్లల చదువుల కోసం కష్టాలు పడేవారు. ప్రభుత్వం ముగ్గురు పిల్లలకు రూ.39వేలు జమ చేయడంతో వారి ఆనందానికి హద్దులు లేవు. వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఒక్కరికే వేసి మోసం చేసిందని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలపెట్టుకున్నదన్నారు. వారు ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.చంద్రబాబుకు కృతజ్ఞతలుపెద్ద దోర్నాల : మండలంలోని హసనాబాద్ గ్రామానికి చెందిన ఈదర లక్ష్మీదేవి తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా తన పిల్లలిద్దరికీ డబ్బులు అకౌంటులో వేసి చదువుకు భరోసా ఇచ్చనందులకు చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు.ప్రభుత్వానికి మా మద్దతు చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తామన్నారు. పాఠశాలలు తెరిచే సమయంలో మా ఇద్దరి పిల్లలకు డబ్బులు వేశారు. సంతోషంగా ఉంది. మా మద్దతు ఎప్పుడూ ఈ ప్రభుత్వానికే ఉంటుంది.

# ఉప్పాడ అంటే చేనేత..రంగురంగుల చీరలు



**కాకినాడ-నవభూమి :** ఉప్పాడ అంటే చేనేత..రంగురంగుల చీరలు.. మోడళ్లు.. వీటిపై మనసుపారేసుకోని మహిళ లంటూ ఉండరు.. ఎక్కడో హైదరాబాద్, విశాఖ నుంచి ఎందరో ప్రముఖులు ఇక్కడకు వచ్చి చీరలు కొనుగోలు చేస్తారు. సినీ సెలబ్రిటీలు సైతం తమ ఇళ్లల్లో వివాహాలు, ఇతర శుభ కార్యాలకు ఇక్కడి నుంచే చీరలు తీసుకెళతారు. ఏటా రూ.30 కోట్ల వరకు జరిగే ఈ వ్యాపారానికి ప్రోత్సాహం అందిస్తే చేనేత వ్యాపారం ఎదిగే అవకాశం ఉంది. అటు చేనేత కార్మికులకు సైతం మేలు జరగనుంది. ఈ నేపథ్యం లో ఉప్పాడ చేనేతకు మరింత చేయూత నందించి ఆధునిక డిజైన్లలో చీరలు తయారు చేసేలా ప్రభుత్వం తోడ్పాటు అందించబోతోంది. ఈ మేరకు రూ.15 కోట్లతో చేనేత అభివృద్ధి క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. తన సొంత నియోజకవర్గం కావడంతో పవన్ సైతం కేంద్రంతో మాట్లాడుతున్నారు. త్వరలో నిధులు విడుదలయ్యే అవకాశం ఉన్నట్టు చేనేత శాఖ అధికారులు చెబుతున్నారు.1600 కుటుంబాలకు ఆధారంఉప్పాడ అంటే చేనేత చీరలకు ప్రసిద్ధి. చెన్నై నుంచి మేలురకం నూలు తీసుకు వచ్చి ఇక్కడ మగ్గాలపై నేత కార్మికులు రక రకాల చీరలు నేస్తారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరుంది. ఉప్పాడ, పిఠాపురం, గొల్లప్రోలులో దాదాపు 1600 చేనేత కుటుంబాలు ఉండగా వీరిలో అనేక మంది పట్టు, జాంధానీ చీరలను మగ్గాలపై నేస్తారు. ఉప్పాడలో రెండు చేనేత సంఘాలు వీటిని తయారుచేసి విక్రయిస్తాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేనేత ప్రోత్సాహానికి పథకం ప్రారంభించింది. నీడ్ బేస్డ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ప్రాజెక్టు కింద ఉప్పాడ చేనేత క్లస్టర్ ప్రాజెక్టును ప్రతిపాదించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అటు పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ అయినందున ఇక్కడ చేనేతను మరింత ప్రోత్సహించాలని పట్టుదలగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ప్రత్యేక ఆసక్తి కనబర్చి కేంద్రానికి ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు.ఈ మేరకు ఉప్పాడలో 916 మంది ఇళ్లకు నేరుగా వెళ్లి ఇటీవల చేనేతశాఖ అధికారులు అభిప్రాయాలు సేకరించారు. మొత్తం రూ.15 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం వాటాగా రూ.11.85 కోట్లు ఇవ్వనుంది. మిగిలిన రూ.3.15 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఇటీవల రాష్ట్ర చేనేత కమిషనర్ రేఖారాణి ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర చేనేత శాఖకు పంపించారు. ఈ ప్రాజెక్టుపై పవన్ సైతం కేంద్రంతో మాట్లాడుతున్నారు. త్వరలో నిధులు విడుదల కానున్నాయని కాకినాడ కలెక్టర్ వివరించారు.ఇలా చేస్తారు..పాజెక్టు అభివృద్ధి కింద పిఠాపురం నియోజకవర్గంలో 15 చోట్ల చేనేతను ప్రోత్సహించడానికి పలు అంశాలు ప్రతిపాదించారు. ఉప్పాడలో రూ.1.40 కోట్లతో పనులు చేయబోతున్నారు. రూ.80 లక్షలతో క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. రూ.60 లక్షలతో మెగా షోరూం ఏర్పాటు చేసి చీరలు విక్రయిస్తారు. యు.కొత్తపల్లిలో రూ.కోటితో డిజైన్ స్టూడియో నిర్మిస్తారు. రూ.80 లక్షలతో చీరలు, జాకెట్లు, ఇతర వస్త్రాలు కుట్టేలా యూనిట్ నిర్మించనున్నారు.తాటిపర్తిలో రూ.55 లక్షలతో శారీ స్క్రీన్ పెయింటింగ్ సెంటర్ నిర్మించనున్నారు. రూ.50 లక్షలతో షోరూం నిర్మిస్తారు. రూ.60 లక్షలతో షాప్ అండ్ షాప్ కింద పాడుబడ్డ చేనేత సంఘం భవనాలు ఆధునికీకరిస్తారు. చేబ్రోలులో నూలుకు రంగులు అద్దే యూనిట్ రూ.2.50 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. రూ.50 లక్షలతో షోరూం కట్టనున్నారు. దుర్గాడలో రూ.80 లక్షలతో గార్మెంట్ మేకింగ్ యూనిట్ స్థాపించాలని ప్రతిపాదించారు. చెందుర్తిలో రూ.55 లక్షలతో శారీ స్క్రీన్ ప్రింటింగ్‌ను అందుబాటులోకి తెస్తున్నారు. గొల్లప్రోలులో రూ.50 లక్షలతో హోం ఫర్నీషింగ్ యూనిట్ స్థాపించనున్నారు. మొత్తం రూ.12 కోట్లతో చేనేతకు సంబంధించి ఆధునిక మోడళ్లలో చీరలు, జాకెట్లు డిజైన్ చేయడం, రక రకాల స్క్రీన్ ప్రింటింగ్‌లు అందుబాటులోకి తేనున్నారు. రూ.1.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి జిల్లాలో చేనేత కార్మికులు, మహిళలకు ఆధునిక మోడళ్లపై శిక్షణ ఇస్తారు. దేశంలో ప్రముఖ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (ఎన్ఐఎఫ్‌టీ)ల నుంచి ప్రముఖ డిజైనర్లను ఉప్పాడ తీసుకు వస్తారు. నిపుణులతో రెండేళ్లపాటు శిక్షణ ఇప్పించనున్నారు. ఇందుకు రూ.3 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు.

# డీఆర్‌డీఏలో బదిలీలు జరిగినా జాబితాలు బయటపెట్టరు

**మచిలీపట్నం-నవభూమి :** మచిలీపట్నంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో ముగ్గురు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మిగులుబాటుగా ఉండటంతో ఇటీవల వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఒక అధికారి బదిలీల అంశాన్ని తన చెప్పుచేతల్లోకి తీసుకుని తెరవెనుక కథ నడిపారని ఉద్యోగులు చెబుతున్నారు. కార్యాలయంలో ఈ అధికారి బాధ్యతలు వేరే ఉండగా, ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) దగ్గరే ఉంటూ అన్ని కార్యాలు చక్కబెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన బదిలీల్లో ఏయే మండలాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయో కూడా పూర్తి వివరాలు ఉద్యోగులకు తెలియజేయకుండా గోప్యత పాటించారనే విమర్శలు వస్తున్నాయి. కౌన్సెలింగ్ సమయంలో సెర్ప్ కార్యాలయం నుంచి ప్రత్యేక అ??ధికారి వచ్చారని, ఆయన సమక్షంలోనే బదిలీలకు సంబంధించిన మండలాలను కోరుకున్నామని ఉద్యోగులు చెబుతున్నారు. అప్పట్లో తాము కోరుకున్న మండలాలకే బదిలీ చేస్తామని ప్రకటించారని, జాబితా మాత్రం ఇంతవరకు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేమని అడిగితే బదిలీ ఉత్తర్వులు వాట్సాప్‌కు వస్తాయని, దాని ప్రకారం విధుల్లో చేరాలని చెబుతున్నారని అంటున్నారు. మచిలీపట్నం మండలం ఉంది. ఈ మండల సమాఖ్యలో రూ.2.10 కోట్ల మేర నగదు ఉంది. ఈ నగదును ఎలాగైనా పక్కదారి పట్టించేందుకు కొంతకాలంగా కొందరు.. ఒక సీసీ ద్వారా తెరవెనుక వ్యూహం అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇక్కడ పనిచేసే సీసీకి విద్యార్హతలు లేకున్నా ఇన్‌చార్జి ఏపీఎంగా నియమిస్తూ ఐదారు నెలల కిందట ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం తెలిసిన ఉన్నతాధికారులు డీఆర్‌డీఏ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ సీసీని ఇన్‌చార్జి ఏపీఎం వి?ధుల నుంచి పక్కనపెట్టారు. నగదు పక్కదారి పట్టకుండా అధికారులు ముకుతాడు వేస్తూ వస్తున్నారు. మచిలీపట్నం మండల సమాఖ్యలో వివాదాస్పదంగా ఉన్న సీసీని ప్రస్తుతం జరిగిన బదిలీల్లో పెడన మండలానికి బదిలీ చేశారు. మచిలీపట్నం మండల కార్యాలయంలో ఐదుగురు సీసీలు, ఒక ఏపీఎం ఉండాలి.

## విద్యకు అధిక ప్రాధాన్యం



**పామూరు-నవభూమి :** విద్యకు ప్రభుత్వం అధిక పాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పేదింటి విద్యార్థుల కోసం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిందన్నారు. మండలంలోని నర్రమారెళ్ల గ్రామంలోని పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. ఉన్నత పాఠశాల శిలాఫలకాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర శనివారం ప్రాంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నర్రమారెళ్లతో పాటు, మోపాడు, పదమటకట్టకిందపల్లి గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలు పదో తరగతి పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసినట్టు చెప్పారు. విద్యార్థుల కు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్టు చెప్పారు. సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా పాఠశాలలు ప్రారంభం రోజునే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికివందనం కింద నగదు వేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా విద్యా కిట్లను అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ దశరథరామయ్య, జి.శ్రీనువాసులు, ఎంఈవో-1 డీవీ సుబ్బారావు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, హెచ్‌ఎం షేక్ మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో స్వామివార్ల శాంతి కల్యాణం పామూరు మండలంలోని నర్రమారెళ్ల గ్రామంలో సీతారామచంద్ర స్వామి తిరునాళ్ళ వేడుకల్లో భాగంగా శనివారం ఆలయ అర్చకులు మహంకాళి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యం లో శాంతి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు చేవారు. స్వామివార్లకు గుంటుపల్లి నాగేశ్వరరావు, సుబ్బరాయుడు, బసవయ్య, నాగార్జున ఆర్థిక సహకారంతో వెండీ కిరీటాన్ని బహూకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ దైవ కార్యక్రమాలను అందరూ కలిసిమెలసి జరుపుకోవాలని సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థాన నిర్వాహకులు ఉగ్రను స్వామివార్ల శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు.

## పార్టీ మారేందుకు నేతలు సిద్ధం

**రాజమహేంద్రవరం-నవభూమి :** ప్రతిపక్ష వైసీపీ రెక్కలూడిపోతున్నాయి. ఇప్పటికే ఒక్కొక్కరుగా పార్టీ మారిపోతున్నారు. అవకాశమిస్తే క్యూకట్టేలా ఉన్నారు. వైసీపీ తన వైఖరి వల్లే ప్రజల్లో మరింత వ్యతిరేకత తెచ్చుకుంటోంది. ఇటీవల అమరావతిపై సొంత ఛానల్‌లో అక్కసు వెళ్లగక్కడమే అందుకు ఉదాహరణ. అమరావతి రాజధానిపై సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ చేసి వ్యాఖ్య తీవ్ర పరిణామాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు నేతలు చేసిన పనులు, కొందరు కార్యకర్తలు, అధినేత జగన్ వ్యవహార శైలి ఆ పార్టీకి తీవ్ర నష్టం తెచ్చిన సంగతి తెలిసిందే. దీంతో గత సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీ తుడుచుపెట్టుకుపోయింది. ఇటీవల జరిగిన టీచర్స్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వైసీపీ ఊసే వినిపించలేదు. దీంతో నేతలతోపాటు, కార్యకర్తలు దిగాలు పడుతున్నారు. దీనికితోడు స్థానిక సంస్థలైన పంచాయతీలు, మునిసిపాలిటీలు, జడ్పీల్లోనూ ఉన్న వైసీపీ ప్రతినిధులు నెమ్మదిగా జారుకుంటున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పలువురు జడ్పీటీసీలు, సర్పంచ్‌లు కూటమిలో చేరారు. పిఠాపురంలో వైసీపీ నేత జనసేనలో చేరిపోయారు. తుని మునిసిపాలిటీ టీడీపీ వశమైంది. కొవ్వూరు మునిసిపల్ చైర్మన్ వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరనున్నారు. నిడదవోలు మునిసిపాలిటీ జనసేనకు దక్కింది. ఇంకా అనేక మంది పార్టీ మారాలని చూస్తున్నా ఇటు ఆమోదం లభించడంలేదు.వస్తామన్నా.. వద్దు : చంద్రబాబుఇటీవల టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఎమ్మెల్యేలకు ఒక వర్తమానం పంపారు. వైసీపీ నుంచి వచ్చే వారిని ఇష్టానుసారం పార్టీలో చేర్చుకోవద్దని.. ముందు తమకు సమాచారం ఇచ్చి.. ఆమోదం పొందిన తర్వాతే చేర్చుకోవాలని చెప్పడం గమనార్హం. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కూడా ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో చాలామంది వైసీపీ నేతలు కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నా రెడ్ సిగ్నల్ ఉంది. పైగా ఎమ్మెల్యేలకు ఆయా మునిసిపాలిటీలు, స్థానిక సంస్థల్లో అక్రమాలకు పాల్పడి ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్నవారిని చేర్చుకోవడానికి ఇష్టపడడం లేదు. కొందరు వస్తామన్నా వద్దని చెబుతున్నారు.

## డ్రగ్స్, గంజాయిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం

**విజయవాడ-నవభూమి :** కూటమి ప్రభుత్వం డ్రగ్స్ గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తోందని విజయవాడ తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. డ్రగ్స్ వల్ల ఆ కుటుంబమే కాదు.. సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని అన్నారు. నేడు యువత ఎక్కువగా డ్రగ్స్, గంజాయికి బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇవాళ(ఆదివారం) విజయవాడలో మారథాన్ రన్ నిర్వహించారు. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ఈ మారథాన్ జరిగింది.ఇస్కాన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కోసం వాక్‌థాన్ ఏర్పాటు చేశారు. డ్రగ్స్ తీసుకున్న వారి ఆయుష్షు కూడా తరిగిపోతుందని చెప్పారు. జీవితంలో యువత ఎందుకూ పనికి రాకుండా పోతున్నారని అన్నారు. కొంతమంది ధన దాహానికి అమాయకుల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ఈగల్ టీంను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఏపీలో గత ఐదేళ్లుగా గంజాయి, డ్రగ్స్ రవాణా పెరిగిపోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో డ్రగ్స్, గంజాయి రవాణాను నిరోధించామని అన్నారు. ప్రజల్లో కూడా వీటిపై మరింత చైతన్యం రావాలని చెప్పుకొచ్చారు. నో డ్రగ్, నో ఎడిక్షన్ అనే నినాదం అందరిలో ఉండాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు.డ్రగ్స్ నియంత్రణకు ఏపీ ప్రభుత్వం చర్యలు: ఐజీ, ఈగల్ టీం హెడ్ రవికృష్ణ డ్రగ్స్ నియంత్రణకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఐజీ, ఈగల్ టీం హెడ్ రవికృష్ణ అన్నారు. ఈ చర్యల్లో భాగంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించి సమాచారం తెలిస్తే 1972కి కాల్ చేయాలని సూచించారు.